క్లుప్తంగా

జేసీఎస్ ఇన్‌చార్జ్‌లకు సన్మానం


జేసీఎస్ ఇన్‌చార్జ్‌లతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్: కదిరి ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం రాత్రి జేసీఎస్ ఇన్‌చార్జ్‌లను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సన్మానించారు. సచివాలయ కన్వీనర్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేసి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచి నందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

మృతదేహానికి నివాళి

కదిరి అర్బన్: మండల పరిధిలోని వై కొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిరుపాల్ సతీమణి సునీత (35) అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని మంగళవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు కృపాకర్‌రెడ్డి, విశ్వనాథ్‌తో పాటు పలువురు ఉన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: మండల పరిధిలోని మత్తన్నగారి పల్లి, బాలప్పగారిపల్లి గ్రామాల్లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ కుమ్మరవాండ్లపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ రామలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకుని రక్తహీనత బారి నుంచి కాపాడుకోవాలన్నారు. పౌష్టికాహారంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, సరోజ, సునీత, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి


శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో ఆకట్టుకుంటున్న చిన్నారులు

తాడిమర్రి: స్థానిక వాసవీ ఇంగ్లిష్ మీడియం ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీకృష్ణాష్టమి పండుగ ఉండగా పాఠశాలలో ఒక రోజు ముందుగానే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముంటిమడుగు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐదో తరగతిలోపు బాలబాలికలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలంకరించారు. ఉట్టికొట్టడం, మట్టి కడవల్లో నింపిన వెన్న తినడం తదితర కార్యక్రమాలను విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని పలు పాఠశాలల్లో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థినులు గోపికలు, రాధల వేషధారణలో ఉండగా చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టారు. యశోద కాన్సెప్ట్ పాఠశాలలో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీసీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులు కృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచండి


విద్యార్థినితో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఎన్పీకుంట: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని ఎంపీడీఓ ఆదినారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని టీ.ఎస్.పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు సక్రమంగా రాయడం, చదవడం అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. 9వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌ల వినియోగంపై ఆరా తీసి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తదితరులున్నారు.

దేశ నిర్మాణంలో గురువులు కీలకం

- మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, ఆర్డీఓ తిప్పేనాయక్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ధర్మవరం అర్బన్: దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషిస్తారని ఆర్డీఓ తిప్పేనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఎంఈఓలు రాజేశ్వరిదేవి, గోపాల్‌నాయక్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేష్, రాజేశ్వరి, ఓబిలేసు, సంజీవయ్య, భాస్కర్, విజయభాస్కర్‌రెడ్డి, గోపాల్, లక్ష్మీనారాయణమ్మ, షర్ఫుద్దీన్, శ్రీరాములును ముఖ్య అతిథులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.
- కొత్తపేటలోని ఉషోదయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ చాంద్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ షంషాద్‌బేగంల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు మెమెంటోలు అందించి సత్కరించారు.
- పట్టణంలోని యశోద పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ పృథ్విరాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు.
- సాయి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.
- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గూడూరు మోహన్‌దాస్, సభ్యులు చందా నాగరాజు, ఉట్టి శివప్రసాద్, వేణుగోపాలాచార్యులు, నాగేంద్రలు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.


ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం


ఎన్పీకుంట: సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు

ఉపాధ్యాయులకు సన్మానం

నల్లచెరువు: మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు కె.లక్ష్మి ప్రసన్న, జి.ఆనంద్, కెఎల్ఎన్ ప్రసాద్, ఆర్.తులసీశ్వర్ రెడ్డి, బి ఉమాదేవి, వి.సుబహాన్‌ను ఎంఈఓ తిరుపాల్ నాయక్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలబెట్టడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

కదిరి అర్బన్: పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీంబాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

- కదిరి షాలీమార్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం స్విమ్స్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంఈఓలను దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ ఫ్రెండ్లీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్విమ్స్ ఆసుపత్రి ఎండీ నిసార్ యాసీన్, ప్రధానోపాధ్యాయులు మైనోద్దీన్‌తో పాటు పలు మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం లియాఖత్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తనకల్లు మండలంలో..

తనకల్లు: మండలంలో పలు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణీలు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎన్ని వృత్తులున్నా ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం, విలువ మరే వృత్తికి లేవన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి

ఎన్పీకుంట: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాల్‌నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు విద్యతో పాటు సమాజంలో జరిగే మంచి, చెడులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరిషారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

బుక్కపట్నం డైట్‌లో..

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలోని డైట్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రిన్సిపాల్ మునయ్య ఉన్నారు.

- సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రవికుమార్, గతంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కేశాపురం ఉపాధ్యాయుడు చెన్నక్రిష్టారెడ్డి జరుపుకున్నారు.
- ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అనిత, నాగరాజు, గోపిలను ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.

పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

పుట్టపర్తి అర్బన్: న్యాయవాద వృత్తిలో సీనియర్లను గౌరవిస్తూ, సూచనలు పాటిస్తూ నైపుణ్యాలను పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు.


జడ్జి రాకేష్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

మంగళవారం పుట్టపర్తిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్జి రాకేష్, ఏజీపీ భాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలంటే సీనియర్ల సహకారం తీసుకుంటే మంచిదన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి, పెనుకొండ బార్ అసోషియేషన్ అధ్యక్షులు గంగిరెడ్డి, నాగరాజు, న్యాయవాదులు ఆసిఫ్, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణప్ప, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, యదుభూషణ, జయకళ, జయభారతి, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

ముదిగుబ్బ: 2023 సంవత్సరానికి సంబంధించి పలువురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓలు పీఎంఎస్ కిరణ్మయి, జి.రమణప్పలతో పాటు పలువురు ఉపాధ్యాయులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు పి. అరుణాదేవి, డి. అనురాధ, సంగీత, వెంకటనాయుడు, నాగేంద్రగౌడ్, గోవర్ధన్, నారాయణస్వామి, అంజన్‌రెడ్డి ఉన్నారు.

- స్థానిక పీవీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అందరి మన్ననలు పొందండి


ఉపాధ్యాయులకు బహుమతులు అందజేస్తున్న హరినారాయణ

బత్తలపల్లి: పిల్లలకు మంచి విద్యను అందించి, అందరి మన్ననలను పొంది ఆదర్శవంతంగా ఉండాలని ఆర్డీటీ ఎంఅండ్ఈ డైరెక్టర్ హరినారాయణ సంఘం ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ ప్రమీల అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా హరినారాయణ, ఎంఈఓ సుధాకర్‌నాయక్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు హరినారాయణ, ఎంఈఓ సుధాకర్‌నాయక్‌లను ఘనంగా సన్మానించారు. ఐదు ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ సంఘం ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఏ కావేరమ్మ, ఏటీఎల్‌లు రుక్మాంగద, సంజీవరెడ్డి, శ్రీనివాసులుతో పాటు సీఓలు వెంకటేష్, నాగరాజు, తిమ్మరాజు, కల్చరల్ ఆర్గనైజర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమం

అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఉత్తమం అని ఎంఈఓ సుధాకర్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీజ్యోతి హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఎంఈఓతో పాటు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగపెద్దిరాజు, వెంకటపతి, శంకరయ్య, కాటమయ్య, రమేష్, మూర్తి, లక్ష్మీ, ధనలక్ష్మీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట మండలంలో..

గాండ్లపెంట: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గాండ్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్ఎం మధురాంబ, ఉపాధ్యాయులు అర్షద్‌అలీ, జయరాం, జ్యోతిరాణిలను సన్మానించారు. అక్షర ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులను హెచ్ఎం మల్లికార్జునరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే ఇంటికే పింఛన్లు

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, ఎంపీడీఓ రామానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 7 గ్రామ సచివాలయాల పరిధిలో 242 నూతన పింఛన్లు మంజూరు కాగా ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి వారు సిఫార్సు చేస్తేనే పింఛన్ వచ్చేదన్నారు. నేడు అర్హతే ప్రామాణికంగా మంజూరు చేస్తూ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా లబ్ధిదారుని గడప వద్దకే వలంటీర్ వచ్చి అందిస్తున్నారన్నారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 50 వేల మందికి రూ.15 కోట్ల మేరకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి, సర్పంచ్ రహంతుల్లా, కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, జడ్పీ కోఆప్షన్ ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, బీసీ కన్వీనర్ జక్కల నరసింహగౌడ్, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీహైదర్‌వలీ, సర్పంచ్‌లు రవీంద్రనాయక్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


నూతన లబ్ధిదారుకు పింఛన్ నగదు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

సీఎం జగన్ రైతు పక్షపాతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతు పక్షపాతిగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమయాజులపల్లి గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాన్ని నాణ్యతగా నిర్మించిన కాంట్రాక్టర్ రాజారెడ్డిని అభినందించారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రైతులకు చేసిందేమీ లేదన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డితో కలిసి రైతులకు సబ్సిడీ ధర్లపై ఉలవలు అందించారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

బత్తలపల్లి: మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం రామాపురం ఉన్నత పాఠశాలలో వారు విలేకర్లతో మాట్లాడుతూ అనంతపురం నగరంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో అనిత, పూజ, ఇబ్రహీం, సూనియర్స్ విభాగంలో మౌనిక, అనిత, దేవేంద్రలు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారురు. క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి


నిరసన తెలుపుతున్న వీఓఏలు, నాయకులు

పుట్టపర్తి టౌన్: గ్రామ సమైఖ్య సంఘాలలో కీలక పాత్ర పోషిస్తున్న వీఓఏ (విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్)లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసీ వెంకటేష్ డిమాండ్ చేశారు. స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పీడీ నరసయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు రవీంద్ర హనుమంతు, సుజాత, అనసూయ, ప్రమీల, సురేఖ , కీర్తి తదితరులు పాల్గొన్నారు.

బీమా డబ్బు అందజేత

తనకల్లు: మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌కు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త పీ. సుధాకర్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి మంగళవారం తన నివాసంలో వైఎస్సార్ బీమా మొత్తం రూ. 5 లక్షలను అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతోనే తమకు వైఎస్సార్ బీమా డబ్బు అందినట్లు మృతుని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కో- ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, నాయకులు సిద్దారెడ్డి, బాబాఫకృద్దీన్, శ్రీరాములు, పూల శీనా, సుధాకర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

ధర్మవరం అర్బన్: సబ్‌జైలులోని ఖైదీలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో మంగళవారం హెచ్ఐవీ, టీబీ, ఎస్‌టీఐ, హెపటైటిస్ తదితర పరీక్షలు నిర్వహించారు. సాతి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, టీబీ సూపర్‌వైజర్ రహమత్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలి

తనకల్లు: లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ పూల నరసింహులు అన్నారు. మండల పరిధిలోని బత్తినవారిపల్లి వద్ద జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 140 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జగనన్న కాలనీలలో నీటి బోర్లు, విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలను ప్రారంభించుకోవాలన్నారు. ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో చెల్లింస్తామని పేర్కొన్నారు. ఎంపీడీఓ వెంట హౌసింగ్ ఏఈ కిషోర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రియాంక ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

తలుపుల: ఎగువపేట సమీపంలో గల ఏటిగంగమ్మ గుడి వద్ద స్టేజి ఏర్పాటుకు బురుజుపల్లికి చెందిన సి.రాజారెడ్డి రూ.50 వేలు విరాళం అందజేసినట్లు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాజారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు చిన్నపరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఎద్దులరాముడు, ప్రభు తదితరులు అభినందనలు తెలిపారు.

ధర్మవరం రూరల్: గరుడంపల్లి వద్ద నిర్మాణం జరుగుతున్న శ్రీ ధర్మశాస్త్ర కాశినాయన ఆశ్రమ భోజనశాలకు సాకే పోతులయ్య, గంగమ్మ, నాగవేణి, సాకే శ్రీహరి, సాకే హరికుమార్, కుటుంబ సభ్యులు రూ.25 వేలు విరాళంగా అందించారు. ఈ మేరకు మంగళవారం ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కనేకంటి శివారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శంకర చౌడప్ప ఓ ప్రకటనలో తెలిపారు.

రాయితీపై ఉలవల పంపిణీ

నల్లచెరువు: మండల పరిధిలోని ఎం. అగ్రహారం ఆర్‌బీకేలో మంగళవారం ఎంపీపీ రమణారెడ్డి, డీఏఓ వైవీ సుబ్బారావు రైతులకు సబ్సిడీపై ఉలవలను రైతులకు పంపిణీ చేశారు. డీఏఓ మాట్లాడుతూ రాయితీపై ఉలవలు పొందిన రైతులు తప్పనిసరిగా పొలాలలో పంట వేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ స్వామి ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఏఓ భారతి, నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా భూముల రీ సర్వే


సమూనాను పరిశీలిస్తున్న ఆర్డీఓ తిప్పేనాయక్


రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రాఘవేంద్ర

తాడిమర్రి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీఓ తిప్పేనాయక్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు నిర్వహించిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూముల రీ సర్వేను సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే చేయాలన్నారు. వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, రీ సర్వే డీటీ రాజేశ్వరి, మండల సర్వేయర్ మంజుల, వీఆర్ఓ రాముడు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పరిశీలన

కదిరి అర్బన్: మండల పరిధిలోని చిప్పలమడుగు గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను మంగళవారం ఆర్డీఓ రాఘవేంద్ర పరిశీలించారు. గ్రామంలో 10 సర్వే నంబర్లు ఆన్‌లైన్‌లోకి రాకపోవడం గమనించి త్వరితగతిన పరిష్కరించాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల 23వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ రైతులతో మాట్లాడారు. ఆయన వెంట రీసర్వే అడిషినల్ డీఈ విజయకుమారి, వీఆర్ఓ రఘునాథ్‌రావ్, విలేజ్ సర్వేయర్ రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని గద్దె దించాలి'

కదిరి టౌన్: దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు జాతా మంగళవారం కదిరికి చేరుకుంది. బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే ముస్లింలకు రిజర్వేషన్ తీసి వేస్తామని ఇటీవల కర్ణాటకలో సాక్షాత్తూ హోం మంత్రి ప్రకటించడం మతోన్మాదమేనన్నారు. 9 ఏళ్లలో నరేంద్ర మోదీ రూ. లక్షల కోట్లు అప్పు చేసి దేశాన్ని దివాళా తీయించాడని విమర్శించారు. ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని, కచ్చితంగా ఆయనను ఇంటికి సాగనంపుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైనా విమర్శలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి, జాతీయ కార్యదర్శి అజీజ్ భాష, జగదీష్, రామచంద్రయ్య తదితరులున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ చేతన్

రామగిరి: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్ ఆదేశించారు. మంగళవారం రామగిరిలోని పేరూరు,గంతిమర్రి గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేను సమగ్రంగా చేయాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, రెవెన్యూ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.